క్లుప్తంగా

డిప్యూటీ తహసీల్దార్ బదిలీ

వాజేడు: మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న రాహుల్ చంద్రవర్మ ఏటూరు నాగారం మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. ఆయన స్థానంలో వెంకటాపురం డిప్యూటీ తహసీల్దార్‌ను వాజేడుకు బదిలీ చేశారు. త్వరలోనే విధుల్లో చేరనున్నట్లు సమాచారం.

విజయవంతం చేయాలి



కన్నాయిగూడెం: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొమరం భీం విగ్రహాన్ని ఫిబ్రవరి 3న ఆవిష్కరించనున్నట్లు ఆదివాసీట్కాల పోరాట సమితి తుడుందెబ్బ పొలిటీ బ్యూరో సభ్యుడు పొడెం బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అత్యవసర సమావేశం తుడుందెబ్బ మండల అధ్యక్షుడు గుండ్ల పాపారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివాసీ ప్రజాప్రతినిధులు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు కొప్పుల రవి, ఉద్యోగ సంఘాల జాతీయ కన్వీనర్ కృష్ణ ప్రసాద్, రవీందర్, నాయకులు కోటయ్య యాలం మురళి, జిల్లా డివిజన్ అధ్యక్షుడు శోభన్ శ్రీనివాస్, రాంబాబు, సురేశ్ పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలి



ఏటూరునాగారం: సీఆర్‌టీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోరిక శ్రవణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీఆర్‌టీలు చేపడుతున్న నిరవధిక సమ్మెకు శ్రవణ్ మద్దతు తెలిపి మాట్లాడారు. సీఆర్‌టీలు ఎన్నో ఏళ్ల నుంచి చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అజ్మీరా రాజు, ఇందిరా, రవీందర్, రామయ్య పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి



ములుగు రూరల్: గురుకుల పాఠశాలల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కార్యదర్శి మమన్ యాదవ్ అన్నారు. ఈ మేరకు కలెక్టర్ టీఎస్ దివాకరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. వార్డెన్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆహ్వానం



ములుగు: బంజార ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 05న చేపట్టనున్న క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ సంఘం సభ్యులు డీఎఫ్‌ఓ రాహుల్‌కిషన్ జాదవ్‌కు శుక్రవారం ఆహ్వానపత్రం అందించారు. ఇదే వేదికలో 2024లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన బంజార బిడ్డలను గోర్‌సీక్వాడి తరుపున సన్మానం చేయనున్నట్లు తెలిపారు.

యువత ముందుకు రావాలి



ములుగు రూరల్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పోరాడేందుకు యువత ముందుకు రావాలని మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు అన్నారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన తోటకూర శ్రీకాంత్ తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కాగా సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. దిలీప్, అనిల్‌రెడ్డి, కానుగంటి సతీశ్, నాగరాజు, సంపత్, ప్రదీప్, హైమద్‌పాషా, రాజశేఖర్ పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



వాజేడు: మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో పాఠశాల విద్యార్థులకు జీటీఎస్ఎస్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం దుప్పట్లు, కాస్మోటిక్స్ పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, గ్రామ పంచాయతీ సెక్రెటరి కార్తీ చేతుల మీదుగా పిల్లలకు ఇచ్చారు. సంస్థ సూపర్ వైజర్ మురళిరెడ్డి, కంతి శ్యామ్, నవీన్, ఉదయ్ ఉన్నారు.

ములుగు రూరల్: మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



వెంకటాపురం(ఎం)లో..



ములుగు: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



సావిత్రిబాయి జీవితం ఆదర్శం

భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, అధికారులు, పలు సంఘాల ఆధ్వర్యంలో, పాఠశాలల్లో ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సావిత్రిబాయి సమాజానికి చేసిన సేవలను, అణగారిన వర్గాల కోసం చేసిన కృషి వలనే నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



మంగపేట: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంఈఓ మేనక



ములుగు: నివాళులర్పిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ సమితి సభ్యులు



ఏటూరునాగారం గురుకుల క్రీడాపాఠశాలలో..



నర్సింహాసాగర్‌లో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



మంగపేట: కొత్తబెస్తగూడెంలో..



ములుగు: పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు, జేఏసీ చైర్మన్ భిక్షపతిగౌడ్



పస్రాలో సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వెంకటాపురం(కె)లో..



ఏటూరునాగారం గ్రామ పంచాయతీలో..



కన్నాయిగూడెంలో..



ములుగు రూరల్: సావిత్రిబాయి జీవిత విశేషాల కరపత్రాన్ని చూపుతున్న విద్యార్థులు

సావిత్రిబాయి చిత్రపటం ఎదుట నిరసన



నిరసన తెలుపుతున్న సమగ్రశిక్ష మహిళా ఉద్యోగులు

ములుగు: తమకు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేసి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని రకాల బెనిఫిట్స్ అందించాలని డిమాండ్ చేస్తూ సమగ్రశిక్ష ఉద్యోగులు శుక్రవారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించి చిత్రపటం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సావిత్రిబాయిపూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిన ప్రభుత్వానికి 25 రోజులుగా సమగ్రశిక్ష ఉద్యోగులు రోడ్డు ఎక్కినిరసన చేస్తుంటే కనిపించడం లేదా ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ తమ సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరం అని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. నేటి కేబినేట్‌లో మంత్రివర్గం సమగ్రశిక్ష ఉద్యోగుల పట్ల సానుకూలంగా ప్రకటన చేస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లా భాస్కర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడ్యా, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యాయులు ఫిరోజ్, భిక్షపతిరాథోడ్, చిరంజీవి, భరత్, సుజాత, రమణి, మమత, సుబ్బారెడ్డి, జయ, వసంత, లక్ష్మి, రమేశ్, దేవేందర్, తిరుమల, చందన, స్వాతి, విష్ణు, భాగ్యలక్ష్మి, జయ, వసంతలక్ష్మి, పుష్పనీల, అశ్విని, సుజాత, వెంకటలక్ష్మి, లలిత, దేవి, ఉమాదేవి, ప్రతిభ, శాంత, అనిత, రమణి, కళ్యాణి, స్వాతి, స్వప్నలత, యశోద, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కేటాయింపులో నిర్లక్ష్యం



మాట్లాడుతున్న బడే నాగజ్యోతి

● జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని కాటాపూర్‌లోని 109 మంది పేదలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టాలిచ్చిన ఇంటి స్థలాలను కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్, నియోజక వర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని కాటాపూర్‌లో పేదలకు పట్టాలు ఇచ్చిన స్థలాన్ని ఆమె పార్టీ నాయకులతో కలిసి సందర్శించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామసభలు ఏర్పాటు చేసి అన్ని వర్గాల పేదలను గుర్తించి రెవెన్యూ అధికారులు అప్పటి మంత్రిగా పని చేసిన సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా పట్టాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న పట్టాలిచ్చిన ఇంటి స్థలాలకు హద్దులు చూపి ఇప్పటి వరకు కేటాయించకలేదన్నారు. లబ్ధిదారులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. మండలంలోని రంగాపూర్‌లో ఇటీవలన మృతి చెందిన సమ్మక్క, పాపారావు, సాయి కుటుంబాలను నాగజ్యోతి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లాలయ్య, మాజీ సర్పంచులు పులి నర్సయ్య, గౌరమ్మ, నాయకులు దిడ్డి మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ నర్సింగారావు, మాజీ కోఆప్షన్ సభ్యుడు దిలావర్‌ఖాన్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బందెల తిరుపతి, నాయకులు సయ్యద్‌హుస్సేన్, సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలి



రాజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: ఉపాధ్యాయులు క్రీడల్లో రాణించి విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని ఎస్‌టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్ అన్నారు. ఇటీవల తెలంగాణ టీచర్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీచర్స్ ప్రీమియర్ లీగ్‌లో జిల్లా ఉపాధ్యాయుల టీం తరుపున భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఉపాధ్యాయుల టీంపై ఐదు వికెట్స్ తేడాతో గెలిచి ఛాంపియన్‌గా నిలిపిన మండల కేంద్రంలోని ఇందిరానగర్ పాఠశాల ఉపాధ్యాయుడు రసపుత్ రాజ్‌కుమార్‌ను ఎస్‌టీయూ సంఘం జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎస్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శి శాంసన్, పద్మజ, రాజబాబు ఉన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని ధర్నా



ధర్నా చేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

వెంకటాపురం(కె): మండల కేంద్రం నుంచి ఎదిర పంచాయతీ వరకు నిర్మిస్తున్న ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఆదివాసీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో శుకరవారం అంబేడ్కర్ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులను చేస్తున్న పనులు నేటి వరకు పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడని అన్నారు. కుంగిన బ్రిడ్జి పరిశీలించి వస్తున్న ఆర్‌అండ్‌బీ ఎస్ఈ విషయం తెలుసుకొని ఆందోళన కారులతో మాట్లాడారు. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు చేపడతామని హామీ ఇవ్వటంతో ఆందోళన కారులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఉయిక శంకర్, పూనెం సాయి, కోర్సా నర్సింహామూర్తి తదితరులు ఉన్నారు.

పెంచిన ధరల జీఓను విడుదల చేయాలి



ములుగు రూరల్: మాట్లాడుతున్న రవీందర్



ఏటూరునాగారంలో..

● ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్

ములుగు రూరల్: సివిల్ సప్‌లై హమాలీ కార్మికులకు పెంచిన ధరల జీఓను విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, హమాలి కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లాకేంద్రంలోని సివిల్ సప్‌లై గోదాం వద్ద హమాలీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. రూ.29 కి పెంచిన జీఓను 2024 డిసెంబర్‌లో విడుదల చేస్తామని హామీ ఇచ్చి కమీషనర్ విడుదల చేయకపోవడం భాదాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రమేశ్, భిక్షపతి, రఘుపతి, పైడి, రాజు, అరుణ్, సుమన్, రవి, సారంగం పాల్గొన్నారు.

ఏటూరునాగారం: సివిల్ సప్లై హమాలీ కార్మికుల కూలి రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు సుమన్ డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరడంతో సుమన్ మద్దతు తెలిపారు. కొమరయ్య, భిక్షపతి, రమేశ్, మాటేటి కుమార్, రవి, శ్రీధర్, రాజు, బాబు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): పెంచిన సివిల్ సప్‌లై హమాలీ రేట్ల జీఓను తక్షణమే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జీసీసీ కార్యాలయం ఎదుట హమాలీలు చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. సివిల్ సప్‌లై హమాలీ కార్మికులకు అధికారులు, ప్రభుత్వం ఇచ్చిన హామీను తక్షణమే అమలు చేయాలని అన్నారు. సీపీఎం మండల కార్యదర్శి వాసు, రమేశ్, రామకృష్ణ, గిరిబాబు, కృష్ణ, శ్రీను, గోపాల్, సాంబశివరావు తదితరులు ఉన్నారు.

అన్ని రంగాల్లో రోబోటిక్స్

● ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మల్లేశం

ములుగు: సమకాలిన ప్రపంచంలో రోబోటిక్స్ చాలా ప్రాముఖ్యత పొందిందని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం అన్నారు. సోహం అకాడమీ నిర్వాహకుడు సహదేవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ప్రిన్సిపాల్ మాట్లాడారు. రోబోటిక్స్ అన్ని రంగాల్లో ప్రవేశించి మానవ జీవితాన్ని సులభతరం చేసిందని అన్నారు. విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ (ఆర్‌ఐఏ) శిక్షణను విజయవంతంగా నిర్వహించారని అన్నారు. డిగ్రీ కళాశాల నుంచి 33 మంది, మహర్షి విద్యాసంస్థల నుంచి 24 మంది విద్యార్థులు హాజరై 21 మ్యాడుల్స్‌పై శిక్షణ పొందారని అన్నారు. సోహం అకాడమీ నిర్వాహకుడు సహదేవ్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 10 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సైతం శిక్షణ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల గణిత విభాగాధిపతి డాక్టర్ శంకర్, అధ్యాపకులు బాలయ్య, కవిత, సోమన్న, నాగమణి, సరిత, శిరిష, విజేత, తేజోలత, శ్రీను, మౌలానా, రమేశ్, నవీన్, లక్ష్మీ, షరీఫా, ఐలయ్య పాల్గొన్నారు.

జైపాల్ సింగ్ ముండా జయంతి



జయంతి వేడుకల్లో నాయకులు

మంగపేట: మండల కేంద్రంలోని బొర్రాయి సెంటర్ వద్ద ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ నేత నల్లెబోయిన లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో జైపాల్ సింగ్ ముండా జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు కేక్ కట్‌చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం లక్ష్మణ్‌రావు, పలువురు జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. దేశంలోని ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ఆదివాసీ గిరిజనుల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహా నాయకుడు జైపాల్ సింగ్ ముండా అని కొనియాడారు. మాజీ జెడ్పీటీసీ గుమ్మడి సోమయ్య, మన్యసీమ పరిరక్షణ సమితి (డోలుదెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, ఆదివాసీ జేఏసీ నేత మద్దెల అంజయ్య, అయ్యోరి యానయ్య, జబ్బ రవి, నర్సింహారావు, జైపాల్‌సింగ్ ముండా కమిటీ నాయకులు ఆదినారాయణ, నాగరాజు, రాములు, రవి, సమ్మయ్య, గోవర్ధన్, సుధాకర్, కుర్సం రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జయరాంరెడ్డి, భగవాన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సడక్ సురక్ష అభియాన్ అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న రవాణాశాఖ సిబ్బంది

ములుగు: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులతో కలిసి ఆర్టీఓ ఆదేశాల మేరకు రవాణాశాఖ సిబ్బంది జిల్లా కేంద్రంలో సడక్ సురక్ష అభియాన్ అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సురెన్స్, పొల్యుషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మండలస్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్



మంగపేట: విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేస్తున్న ఎంఈఓ మేనక

మంగపేట: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లిష్ ఒలింపియాడ్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 8, 9 తరగతుల విద్యార్థులకు వకృత్వం, రాతపరీక్షల పోటీలను రెండు విభాగాలుగా నిర్వహించారు. మొదటి విభాగంలో ప్రభుత్వ పాఠశాలు, రెండో విభాగంలో ఏహెచ్ఎస్, కేజీబీవీ గురుకుల విద్యార్థులకు నిర్వహించారు. మొదటి విభాగంలో రాత పరీక్షలో ప్రథమ విజేతగా వైష్ణవి, ద్వితీయ విజేత లహరి, తృతీయ విజేతలు రజిత, శశికుమార్ వకృత్వంలో ప్రథమ విజేతగా విష్ణు, ద్వితీయ విజేత భార్గవి, తృతీయ విజేత జైష్ణవి నిలిచారు. రెండో విభాగం రాత పరీక్షలో ప్రథమ విజేతగా లిప్సిక, ద్వితీయ విజేత యశస్విని, వకృత్వంలో ప్రథమ విజేతగా శరత్ నిలిచారు. పోటీలలో అత్యంత ప్రతిభను కనబర్చిన విజేతలకు ఎంఈఓ పొదెం మేనక ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన ఆంగ్లభాష ఉపాధ్యాయులు కొండా చెంచయ్య, కొత్తపల్లి పోషన్న, మాధవి, పీడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండల పరిధిలోని చల్వాయి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం జిల్లా ఈఎల్‌టీఏ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, మండల విద్యాధికారి గొంది దివాకర్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఒలింపియాడ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. చల్వాయి మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఒలంపియాడ్, ఉపన్యాస పోటీలలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారికి ఎంఈఓ ప్రశంస పత్రం అందజేశారు.

ఆకాశంలో అపురూపం



ఆకాశంలో చందమామ పక్కన నక్షత్రం

మంగపేట: ఆకాశంలో అపురూప దృశ్యం శుక్రవారం రాత్రి కనువిందు చేసింది. రాత్రి 08 గంటల సమయంలో చందమామ చుట్టు కనిపించే నక్షత్రాలతో పాటు చందమామకు అత్యంత సమీపంలో పెద్ద సైజులో ఒక నక్షత్రం కాంతులులు విరజిమ్ముతున్న సుందరమైన దృశ్యం కనిపించింది. అద్భుతంగా కనిపించిన సుందరమైన దృశ్యాన్ని స్థానికులు ఎంతో ఆసక్తిగా తిలకించి ఫోన్‌లో బంధించారు.